జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | సోమవారం 29 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 336 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



# ఫేజ్-2కు శాపంగా అర్థం లేని రూట్ల మార్పులు



**ఆ ఒక్క రూటే.. బెడిసికొట్టింది..!**

**ఫ్యూచర్ సిటీ మెట్రో రైలే కేంద్రం కొర్రీలకు కారణం**

**10 లక్షల ప్రయాణికుల లక్ష్యం చేరకుండా..**

**కొత్త రూట్ల ప్రతిపాదనలు ఎందుకన్న కేంద్రం**

**ప్రయాణికుల పెంపుపై వివరణ ఇవ్వని హెచ్ఎంఆర్ఎల్**

హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రారంభించిన సమయంలోనే అధికారికంగా ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. మొదటి దశకు సంబంధించిన రోజుకు 10 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చాలనేది మెట్రో రైలు సంస్థ ప్రాథమిక అంచనా వేసింది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎందుకు భిన్నంగా ఉందని, ప్రస్తుతం కోర్ సిటీలో మెట్రో రైళ్లు నడుస్తున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో ప్రయాణికుల రద్దీ పెరగడం లేదు. ఇందుకు గల కారణాలను పరిశీలిస్తే... రెండున్నరేండ్లలో మెట్రో దిగిన తర్వాత ప్రయాణికులు, ఇండ్లు, ఆఫీసులకు చేరుకోవడానికి సరైన రవాణా సౌకర్యాలు కల్పించడంలో విఫలమైంది. సామాన్యుడికి మెట్రో చార్జీలు భారంగా మారడంతోపాటు, స్టేషన్ల వద్ద పార్కింగ్ స్థలాలు లేకపోవడం పెద్ద మైనస్‌గా మారింది. మెట్రో రూట్లకు ఆర్టీసీ బస్సు సర్వీసులకు మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో ప్రయాణికులు ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. ఈ లోపాలను సవరించి కోర్ సిటీలో ప్రయాణికుల సంఖ్యను 10 లక్షలకు ఎలా పెంచుతారో చెప్పాల్సింది పోయి.. అధికారులు ఆ ఊసే ఎత్తడం లేదు. ప్రయాణికుల పెంపుపై కేంద్రం అడిగిన ప్రశ్నలకు హెచ్ఎంఆర్ఎల్ నుంచి ఎలాంటి స్పష్టమైన వివరణ లేదని తెలిసింది.

**జనమే లేని చోట వేల కోట్లతో మెట్రో..**

ఇప్పటికే ఉన్న రూట్లలోనే ఆక్యుపెన్సీ రావడం లేదని నెత్తి నోరు కాంగ్రెస్ సర్కార్ టెండర్లు ఖరారై, పనులు చేపట్టాల్సిన రాయదుర్గం-శంషాబాద్ ప్రాజెక్టును రద్దు చేసింది. దీనికి బదులుగా నాగోల్ నుంచి ఎయిర్‌పోర్టును అనుసంధానం చేస్తామంటూ బీరాలు పోయింది. దీంతో ఐటీ కారిడార్ మినహా మిగతా రూట్లలో ఆశించిన రద్దీ లేకుండా పోయింది. ఇక జన సంచారమే లేని నిర్మానుష్య ప్రాంతాలకు మెట్రో ఎందుకని కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్న రూట్లలోనే 10 లక్షల మార్కు దాటలేదని, కొత్తగా వేల కోట్లతో మెట్రో ఎందుకనే ప్రశ్నకు అటు హెచ్ఎంఆర్ఎల్, ఇటు ప్రభుత్వం వద్ద సమాధానమే లేకుండా పోయింది.

# స్పీకర్ ధృతరాష్ట్రుడిలా వ్యవహారిస్తున్నారు

**సభాపతి, సీఎం పై కేటీఆర్ ఘాటు విమర్శలు**

**కాంగ్రెస్‌పై 'ఖేల్ ఖతం' వ్యాఖ్యలు**





**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 28 (ప్రజా జ్యోతి):**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదివారం వికారాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన, స్పీకర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై స్పీకర్ కళ్లుమూసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు కనిపించట్లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినా ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తూ స్పందించకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. ఆర్బీఐ, సీఏజీ నివేదికల ప్రకారం గత ప్రభుత్వం చేసిన అప్పు రూ. 2.80 లక్షల కోట్లేనని, అయితే స్పీకర్ ఎనిమిది లక్షల కోట్లుగా చెప్పడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. "కాంగ్రెస్ కా ఖేల్ ఖతం, దుకాన్ బంద్ అయింది" అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. యూరియా సరఫరా చేయలేని - మిగతా 2లో

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**-బషీరాబాద్ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్**

**బషీరాబాద్ జూన్ 28 ప్రజా జ్యోతి**



చిన్న పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పని సరి వేయించాలని బషీరాబాద్ సర్పంచ్ ఎస్ వెంకటేష్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాని డాక్టర్ శ్రీకాంత్ గుప్తా ఆధ్వర్యంలో సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశం నుంచి పోలియో వ్యాధిని తరిమి కొట్టాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం ప్రతి సారి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. పోలియో రహిత సమాజమే లక్ష్యమని అన్నారు. 0-5 సంవత్సరాల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామస్తులంతా పల్స్ పోలియో చుక్కలు తమ తమ పిల్లలు వేయించుకునేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ గుప్తా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మునీర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సిద్ధార్థ, హాస్పటల్ సిబ్బంది, నర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి గ్రామంలో నూతన సౌరమ్మ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఘనంగా ఊరేగింపు





**యాలాల (జూన్ 28) ప్రజా జ్యోతి**

మండలంలోని జుంటుపల్లి గ్రామంలో నూతన సౌరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నుండి ప్రారంభమైన ఈ ఊరేగింపు జుంటుపల్లి హనుమాన్ ఆలయం వరకు కొనసాగింది. అనంతరం అక్కడి నుంచి సౌరమ్మ దేవాలయం వరకు భక్తుల నడుమ ఘనంగా ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. రేపు నిర్వహించనున్న సౌరమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అందువల్ల పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని గ్రామస్తులు కోరారు. ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గ్రామ ప్రజలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# మామిడి తోటల సంరక్షణపై ఉద్యాన శాఖ సూచనలు

**– రైతులకు రాయితీ అవకాశం**



**వికారాబాద్, జూన్ 28:** వికారాబాద్ జిల్లాలో మామిడి ప్రధాన వాణిజ్య పంటగా విస్తృతంగా సాగు అవుతుండగా, ప్రస్తుతం తోటలలో కొమ్మల కత్తిరింపు తో పాటు ఎరువుల యాజమాన్యం చేపట్టడానికి అనుకూల సమయమని జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమల శాఖ అధికారి ఎం.ఎ. సత్తార్ తెలిపారు. జిల్లాలో సుమారు 12,752 ఎకరాల్లో మామిడి సాగు జరుగుతుండగా, పరిగి, కొడంగల్, తాండూర్, వికారాబాద్ డివిజన్లలో అధికంగా సాగు కొనసాగుతోంది. బంగినపల్లి, దసేరి, తోతాపురి, నీలం, రసాలు వంటి రకాల మామిడిని రైతులు పెంచుతున్నారు. కొమ్మల కత్తిరింపు కీలకం ఎండిపోయిన, వ్యాధిగ్రస్తమైన, ఒకదానికొకటి రుద్దుకునే కొమ్మలను తొలగించాలని సూచించారు. కత్తిరించిన కొమ్మలను తోటలో వదిలిపెట్టకుండా దహనం చేయాలని తెలిపారు. వృద్ధ తోటల్లో పునరుజ్జీవనం చర్యలు చేపట్టడం ద్వారా దిగుబడి పెంచుకోవ...

# విజయవంతమైన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం



**యాలాల్ జూన్ 28 ప్రజా జ్యోతి** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం (చీ×ణ)-2026 ను విజయవంతంగా అమలు చేసినందుకు ప్రతి ఆరోగ్య కార్యకర్తకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని సర్పంచ్ లక్ష్మీ రాములు అన్నారు. ఆదివారం పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో ప్రతి చిన్నారి చిరునవ్వు కోసం, పోలియోను శాశ్వతంగా దూరం చేయడం కోసం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పుట్టిన రోజు నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ పల్స్ పోలియో చుక్కలు వేయించడం జరిగిందన్నారు. మిగిలిన చిన్నారులకు నేడు రేపు పల్స్ పోలియో కార్యక్రమానికి ఇంటింటికి తిరిగి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జూలై 1వ తేదీన అదనంగా మరో రోజు ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. నిండు జీవితానికి రెండే చుక్కలు అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, కార్యకర్తలు, ఆశ వర్కర్లు, హెల్పర్లుతదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం ఎందుకు అవసరమని ప్రశ్నించారు. దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్ కోసం లక్షలాది చెట్లు నరుకుతున్నారని, ఇది పర్యావరణానికి హానికరమని అన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని అనుమతి ఇవ్వలేదని గుర్తుచేశారు. మూసీ నది సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నారని ఆరోపిస్తూ, అడవులను నాశనం చేస్తే వర్షాలు ఎలా కురుస్తాయని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులను గతంలో కాంగ్రెస్ నాయకులే అడ్డుకున్నారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎందుకు ప్రారంభించలేదని నిలదీశారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు రైతుల భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, 13 డిక్లరేషన్లు ఎక్కడున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయని, వికారాబాద్‌కు మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2028లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు అధికారులు రాజకీయ నాయకులు చెప్పిన మాటలతో తప్పుడు కేసులు కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, రామచంద్ర రావు , ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్ పట్టణ పార్టీ అధ్యక్షులు గోపాల్ ప్రభాకర్ రెడ్డిలతో పాటు వివిధ నాయకులు ఆయా గ్రామాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు పిల్లల భవిష్యత్తును కాపాడుతుంది

**స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలు**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 28 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని డాక్టర్ శరభ లింగం కొత్తపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ జంబుల రజిత మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో చుక్కలు చిన్నాలకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి బంగారు భవిష్యత్తు తోడ్పడుతుందని పేర్కొన్నారు ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్ప,ఆశ వర్కర్ నర్సింగమ్మ,అంగన్వాడి టీచర్ పుష్ప,రఘు,జోగు శ్రీనివాస్,విజయ్,రాజు గౌడ్ మరియు గ్రామస్తులు యువకులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

**రూ.289 కోట్లతో అభివృద్ధి బాటలో తాండూరు నియోజకవర్గం**
**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారి కృషికి ఫలితం**
**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్**



**యాలాల: జూన్ 28 ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే బయ్యని మనోహరెడ్డి కృషితో తాండూరు నియోజఖ్కవర్గంలోని గ్రామీణ రోడ్లకు మహర్దశ కలగనుందని కాంగ్రెస్ యాలాల మండల అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. ఆదివారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశం, అగ్గనూరు ఉపసర్పంచ్ వెంకటయ్య, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ..యాలాల మండల పరిధిలోని లక్ష్మీనారాయణ పూర్ నుంచి దేవనూరు, కమాల్ పూర్ నుంచి రాసనం వరకు మెరుగైన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రోడ్లతో పాటు ఏళ్లుగా ప్రతి వర్షాకాలంలో ఆందోళన కలిగిస్తున్న కోకట్ కాగ్నా బ్రిడ్జి స్థానంలో హై లెవెల్ కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. హ్యామ్(నాబీ) హైబ్రిడ్ యాన్యూనిటీ మోడల్ నిధులతో ఈ పనులు నాణ్యతతో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

వికారాబాద్ జిల్లాకు రూ.520 కోట్ల నిధులు కేటాయించగా, అందులో సింహభాగంగా రూ.289 కోట్ల భారీ నిధులు ఒక్క తాండూరు నియోజకవర్గానికే లభించడం గర్వకారణమన్నారు. ఈ అభివృద్ధి పనులతో తాండూరు నియోజకవర్గ రవాణా వ్యవస్థ పూర్తిగా మారిపోనుందని, ప్రజల కష్టాలు శాశ్వతంగా తగ్గుతాయని, నిధుల మంజూరుకు ఎంతో కృషి చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి యాలాల మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.తాండూరు అభివృద్ధికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారికి, స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ఎమ్మెల్యే గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కేపీఎల్ సీజన్ -1

**-క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగింపు**
**-విజేత జట్లకు నగదు బహుమతులు**
**-సర్పంచ్ యువ నాయకుడు పోలీస్ నవీన్ రెడ్డి**





**బషీరాబాద్ జూన్ 28 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచేడ్ గ్రామంలో ఆదివారం రోజు నిర్వహించిన కేపీఎల్ సీజన్ వన్ ప్రీమియర్ లిగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన జట్లకు గ్రామ సర్పంచ్ యువ నాయకుడు పోలీసు నవీన్ రెడ్డి నగదు బహుమతులు అందజేశారు. తన వివాహ వేడుక సందర్భంగా గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ఉద్దేశంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు సర్పంచ్ నవీన్ రెడ్డి తెలిపారు. క్రీడలు యువతను ఆరోగ్యంగా, క్రమశిక్షణతో పాటు, ఐక్యమత్యం భావనతో ముందుకు నడుస్తాయని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఇలాంటి క్రీడా పోటీలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ టోర్నమెంట్లో పాల్గొన్న టీములకు వచ్చిన ప్రేక్షకులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి టోర్నమెంట్కు అంపైర్స్ నిర్వహించినటువంటి, శేఖర్, యాదప్ప, బాలకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ అనిల్ కుమార్, గ్రామ పెద్దలు సంజీవరెడ్డి అనంతరెడ్డి సాయిరెడ్డి మహేశ్వర్ రెడ్డి. గ్రామానికి చెందిన ఐదు టీంలో కెప్టెన్లు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

**-తల్లిదండ్రులకు సూచించిన పల్లె దవఖాన యంఎల్ హెచ్ పి కల్పన**



**తాండూరు జూన్ 28 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం చెంగోల్ గ్రామంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరిగిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు ఏళ్లలోపు చిన్నారులందరికీ కూడా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఒక చిన్న నిర్లక్ష్యంతో మీ పిల్లల బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆశా కార్యకర్త నాగమణి, అంగన్వాడీ టీచర్లు మమతా, కమలమ్మ,స్థానిక యువకులు వెంకటేష్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

**ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు**
**ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం**
**విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్యూలా**




**బంట్వారం, జూన్ 28 (ప్రజాజ్యోతి):** బంట్వారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు జూలై 2వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ బ్యూలా ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,,, విద్యార్థులు టిసి బోనఫైడ్ కులం ఆదాయం సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని పాఠశాలకు హాజరుకావాలని అన్నారు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పిడుగుపాటుకు 15 మేకలు మృతి

**ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్**



**ధారూర్, జూన్ 28( ప్రజా జ్యోతి):** పిడుగుపడి 15 మేకలు మృతి చెందిన ఘటన మండలంలోని రుద్రారం గ్రామంలో జరిగింది. స్థానికులు సమాచారం మేరకు.. ఆదివారం గ్రామానికి చెందిన కంది ఆశయ్య తనకున్న 15 మేకలను రోజు మాదిరిగానే మేపడానికి వెళ్లాడు. సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొని ఉరుము మెరుపులు, ఈదురు గాలీతో కూడిన వర్షం కురిసింది. దీంతో మేకలు ఓ చెట్టు కిందికి వెళ్ళగా పిడుగుపడగా 15 మేకలు అక్కడికక్కడే మృత్యువాత చెందాయి. సమయానికి కాపరి అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రామ సర్పంచ్ ఉలెందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని పరిశీలించారు. సుమారుగా వాటి విలువ రూ.1.60 వేల వరకు ఉండొచ్చని, దీంతో నష్టం వాటిల్లిందని రైతును ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రాజకీయ ప్రోద్బలంతోనే అమాయకుల పైన దాడులు

**-సిపిఎం ప్రజాసంఘాల మండిపాటు**

**పెద్దేముల్ జూన్ 28 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రానికి



చెందిన రాంప్రసాద్ ముదిరాజ్ అనే యువకుడిపై అధికార కాంగ్రెస్ పార్టీ అండతో శోభారాణి ఆమె కుమారుడు వీరేషం అనుచారులతో అమాయక ప్రజలపై దాడులు చేయడం తగదన్నారు. వ్యక్తిగత కక్షల నేపథ్యంలో రాంప్రసాద్ ముదిరాజ్ అనే యువకుడిపై జరిగిన దాడి ఘటనను దృష్టిలో పెట్టుకొని పోలీస్ లు న్యాయం చేయాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించి బాధితుడి తల్లి సంగమ్మ చేసిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాంప్రసాద్,శోభారాణి కుమారుడైన వీరేశంకు మధ్యన కొంతకాలంగా వ్యక్తిగత తగదాల నేపథ్యంలో ఈ నెల 24న రాంప్రసాద్‌ను తాండూరులోని ఒక గెస్ట్ హౌస్‌కు తీసుకెళ్లి దాడి చేశారని చెప్పారు.జరిగిన విషయాన్ని బయటకు చెబితే చంపేస్తామని బెదిరించినట్లు బాధితుడి తల్లి సంగమ్మ తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ప్రజా సంఘాల నాయకులు గుర్తు చేశారు.?అంతేకాకుండా, ఈ నెల 26న రాత్రి 9:30 గంటల సమయంలో మహేందర్, రవి అనే వ్యక్తులు రాంప్రసాద్‌పై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసి, అతడిని బలవంతంగా కారులో ఎక్కించుకుని, మార్గమధ్యలో కొడుతూ తాండూరు వైపు తీసుకెళ్లారని సంగమ్మ గుర్తు చేసినట్టు చెప్పారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ ఆధ్వర్యంలో నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఆదివారం నాడు బాధితుడికి అండగా నిలిచేందుకు పెద్దేముల్ మండల కేంద్రం లోని సంగమ్మ నివాసానికి పలు ప్రజా సంఘాల నాయకులు చేరుకున్నట్లు చెప్పారు.

# పేకాట ఆడుతున్న ఆరుగురి పై కేసు నమోదు



**బషీరాబాద్ జూన్ 28 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో జీవన్గి వెళ్లే రహదారి పక్కన బహిరంగ పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విఠల్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ గ్రామానికి చెందిన షేక్ వాజిద్, జిలాని, రఫిక్,ఎక్బాల్, శంషుద్దీన్, వాజిద్, ఆరుగురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్సైతెలిపారు. గ్రామాలలో ఇంకెవరైనా జూదం వంటి చట్ట విరుద్ధం కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై తెలిపారు.

# శంషాబాద్ లో సిపిఐ పార్టీకి భారీ షాక్

**సిపిఐ,ఏఐటీయూసీ నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**

**అన్నెపు ప్రభు ఆధ్వర్యంలో కార్తీక్ రెడ్డి సమక్షంలో చేరిక**

**కార్మికుల సంక్షేమం ప్రజా సంక్షేమం బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం**

**బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**





**రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో సిపిఐ, ఏఐటీయూసీ కి భారీ షాక్ తగిలింది. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన అన్నెపు ప్రభు ముదిరాజ్ సిపిఐ పార్టీకి రాజీనామా చేశారు. శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ 119వ డివిజన్ కొత్వాల్ గూడ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నెపు ప్రభువు ముదిరాజ్ తన 150 మంది అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన అన్నెపు ప్రభువు ముదిరాజ్ కు ఆయన అనుచరులకు కార్తీక్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, ముఖ్యంగా కార్మికుల సంక్షేమం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందన్నారు. శంషాబాద్ లో అన్నెపు ప్రభు తన అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో పార్టీకి మరింత బలం పెరిగింది అన్నారు. పార్టీలో కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల కొరకై ప్రజల పక్షాన ఉండి పోరాడాలన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు అరుణ్ ముదిరాజ్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు లింగం యాదవ్, పాల్ సీలింగ్ యూనియన్ అధ్యక్షుడు చాంద్ పాషా, శ్రీనివాస చారి, శ్రీధర్, దేవేందర్ నాయక్, సతీష్ ముదిరాజ్,రాజు గౌడ్, లోకేష్ నాయక్, మనీష్ పటేల్, పలువురు కార్మిక సంఘం నాయకులు కార్మికులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయసింహ, పరంధాములు, మల్లేష్ ముదిరాజ్, చరణ్, కృష్ణారెడ్డి, రమేష్, మురళి గౌడ్, హరికృష్ణ, నరేందర్, పవిత్ర సాగర్, శివ గౌడ్, దీప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

**బీజేపీ సిద్ధాంతాలను మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని**

**తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం**

**---బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్**

**శంషాబాద్ బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యాలయతో పాటు మరో 9 జిల్లా కార్యాలయాల్లో వర్చువల్ గా ప్రారంభించిన బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్**





**రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క చొరవతో హైదరాబాద్‌కు విముక్తి లభించిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు.
ఆదివారం రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ కార్యాలయాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లతో కలిసి నూతన కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మరో 9 జిల్లా కార్యాలయాలను వర్చువల్ గా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ యొక్క చొరవతో ఊపిరి పీల్చుకొని నిజాం నిరంకుశ కబంధ హస్తాల నుండి విమోచనం పొందినది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయం అన్నారు. బీజేపీ కార్యకర్తలు నాయకులు కష్ట పడి పనిచేయాలన్నారు. బీజేపీ సిద్ధాంతాలను, మోదీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందుకు కేంద్రాలుగా జిల్లా కార్యాలయాలు కేంద్రంగా పనిచేయాలన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధినీ ప్రజలకు వివరించి రాబోయే రోజుల్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చే విధంగా కృషిచేయాలన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ అమలుకు సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చింది అన్నారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్రను అప్పటి ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ యొక్క పాత్రను తెలంగాణ ప్రజలు ఆదరిస్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, మల్కాజిగిరి ,ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్, ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర నాయకులు సుధాకర్ రెడ్డి, పేరాల శేఖర్ జీ, మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం,అందేలా శ్రీరాములు యాదవ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అందే బాబయ్యా నోముల దయానంద్ బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, పోరెడ్డి నరసింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు జంగయ్యా యాదవ్, బుక్క వేణు గోపాల్, సేవెళ్ళ మహేందర్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శులు దేవేందర్ రెడ్డి, నారాయణ యాదవ్, జ్ఞానేశ్వర్, కొమరయ్య , జిల్లా మీడియా కన్వీనర్ సాధ మల్లారెడ్డి , రాష్ట్ర జిల్లా నాయకులు వివిధ మండల డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో డంపింగ్ యార్డ్ తొలగింపునకు అన్ని విధాలా పోరాడతా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ జూన్ 28 జెట్ న్యూస్** అల్వాల్ మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని కోరుతూ హిందూ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ సభ్యులు, వివిధ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, హిందూ స్మశానవాటికలో కొనసాగుతున్న డంపింగ్ యార్డ్ కారణంగా తీవ్ర వాయు, నీటి కాలుష్యం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆస్తమా సహా పలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సమస్యను పరిష్కరించే సామర్థ్యం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికే ఉందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ పలువురు భావోద్వేగానికి లోనయ్యారు. వారి సమస్యలను ఓర్పుగా విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందిస్తూ, మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలోని డంపింగ్ యార్డ్ తొలగింపునకు తాను గతంలో చెత్త మధ్యలో కూర్చొని ధర్నా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమస్యను తెలంగాణ శాసనసభతో పాటు జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ప్రస్తావించానని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకతాటిపైకి వస్తే ప్రజల తరఫున మరింత బలంగా పోరాడి డంపింగ్ యార్డ్ తొలగింపుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అధికారులు ఆధునిక సాంకేతికతతో ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా అన్ని విధాలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో హిందూ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ సభ్యులు, వివిధ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కవిత, పుష్ప, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పవన్, సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి, ఆనంద్, జ్యోతి గౌడ్, నరసమ్మ, సులోచన, భాస్కర్ రెడ్డి, మహేష్‌తో పాటు వివిధ కాలనీలకు చెందిన అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిండైన జీవితానికి..రెండు చుక్కలే బలం

మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు

పాలకవర్గంతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ శ్రీరాములు



**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** నిండైన జీవితానికి..రెండు చుక్కలే బలమని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బోకుల శ్రీరాములు,ఉప సర్పంచ్ రాములు గౌడ్,వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల శ్రీను హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..05 ఏళ్లలోపు చిన్నారులందరూ పల్స్‌పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయించడం సామాజిక బాధ్యత

తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

కొత్తూరులో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న దేవేందర్ యాదవ్



**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** పోలియో బారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ లోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..5 ఏళ్లలోపు పిల్లలకు పోలియోచుక్కలు వేయించాలని,పల్స్??పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఎంతో ముఖ్యమైన కార్యక్రమన్నారు.అంగన్వాడి టీచర్ సుమిత్ర,ఆశ వర్కర్లు జాంగిర్ బి, నవనీత,తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్దేవుపల్లి డివిజన్ గణేష్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ గణేష్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని అన్నారు.5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకూడదు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, నాయకులు ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, భాష, శ్రీనివాస్, లక్ష్మయ్య, వివేక్, లక్ష్మారెడ్డి, వెంకటేష్ గౌడ్, అశోక్, గోవింద్, రాములు, రామకృష్ణారెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు రక్షణ కవచం..పల్స్ పోలియో

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించండి

గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ దయానంద్ గుప్తా




**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** చిన్నారుల భవిష్యత్తుకు రక్షణ కవచం..పల్స్ పోలియో అని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సబ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ దయానంద్ గుప్తా సూచించారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని తెలిపారు.చిన్నారుల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలు కీలకమని సర్పంచ్ దయానంద్ గుప్తా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డిఆర్ సరిత,పి ఎస్ సి ఎస్ చైర్మన్ పద్మారావు,ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్, నాయకులు మధుసూదన్ రెడ్డి, మల్లేష్,విశాల్,హనుమంత్,వార్డ్ సభ్యులు మీసాల స్వప్న,సదానందం,మైలారం శ్రీదేవి సదానందం,గట్టు లక్ష్మీ చంద్రయ్య,పెండ్లిమడుగు అరవింద్ గౌడ్,మైలారం దేవేందర్,గుండు జ్ఞానేశ్వర్,మోడీ వినోద దర్శన్,అంగన్వాడీ టీచర్స్,ఏఎన్ఎం,ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రంగ నాయకులగుట్ట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న కళ్లెం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 28(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రంగా నాయకులగుట్ట వాసులు తొర్రూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన రంగా నాయకులగుట్ట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ కార్యక్రమానికి హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.గ్రామ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.యువత ప్రతిభను వెలికితీసే వేదికలుగా ఈ టోర్నమెంట్లు నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వాహకులు, క్రీడాకారులను అభినందించి టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ ప్రెసిడెంట్ గంగాని శ్రీనివాస్,టోర్నమెంట్ నిర్వాహకులు తొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

వైఎం తాండ సర్పంచ్ గోవింద్ నాయక్

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ గోవింద్ నాయక్



**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వైఎం తాండ సర్పంచ్ గోవింద్ నాయక్ సూచించారు. ఆదివారం కొత్తూరు మండలంలోని వైయం తండాలో పల్స్ పోలియో కార్యక్రమానికి సర్పంచ్ గోవింద్ నాయక్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశం నుంచి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సమీప పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ గోవింద్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

# కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో 'ఏఐ లీడర్‌షిప్ సమ్మిట్-26'



**హైదరాబాద్, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో 'ఏఐ లీడర్‌షిప్ సమ్మిట్-2026' నిర్వహించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు కోనేరు లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఏఐ ఆధారిత విద్య, పరిశోధన, ఆవిష్కరణలను బలోపేతం చేయాలని సదస్సు తీర్మానించిందని తెలిపారు. ఏఐతో పాటు బాధ్యతాయుత నాయకత్వం కూడా కీలకమని, విద్యార్థుల్లో ఆవిష్కరణ, పారిశ్రామిక దృక్పథం, నైతిక విలువలను పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ డా.ఎన్.వెంకట్రామ్, స్కిల్లింగ్ డీన్ డా.శ్రీనాథ్, కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ డా.ఆనంద్ బెతపూడి, అధ్యాపకులు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, పలు యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నట్లు చెప్పారు.

# పోలియో నివారణకు రెండు చుక్కలు

కోడిచెర్ల తాండ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ కొర్ర శాంతి



**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** పోలియో నివారణకు రెండు చుక్కలు నిండు జీవితం అనే సందేశంతో 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కల వేయాలని కోడిచెర్ల తాండ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ అన్నారు.ఆదివారం కొత్తూరు మండలంలోని కోడిచెర్ల తాండలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పోలియో నివారణలో భాగంగా శీ నుండి 5 సంవత్సారాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు శాంతి రవి నాయక్,అంగన్వాడి టీచర్ లక్ష్మీదేవి,ఆశ వర్కర్ శృతి,తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కొమరయ్య

అదివారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కి బాత్" 135 ఎపిసోడ్ కార్యక్రమ ప్రసారం



**శేరిలింగంపల్లి,జూన్ 28 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ అభయ్ పాటిల్ జీ,రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, రాష్ట్ర సంఘటన మహా మంత్రి చంద్రశేఖర్ జీ తో కలిసి పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య లోకల్ శీ గ్లోబల్ అభివృద్ధిలో దేశ ప్రజలందరు భాగస్వామ్యం కావాలని కోరుతూనే... మానవ శారీరక, మానసిక ప్రశాంతత కోసం యోగా ప్రాముఖ్యత, క్షేత్ర స్థాయిలో క్రీలకు ప్రోత్సాహం, ప్రభుత్వ తోడ్పాటు వంటి కలిసి కిలక అంశాలతో పాటు మానవ జీవ వైవిద్యం వంటి అంశాలపై ప్రధాని మోదీ తన మన్ కి బాత్ ఎపిసోడ్ లో ప్రస్థావించి ప్రజలకు వివరించారు.

# ఒక చిన్న పోలియో చుక్క జీవితాంతం ఒక చిన్నారిని వికలాంగత్వం నుంచి కాపాడుతుంది :

- కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్



**శేరిలింగంపల్లి,జూన్ 28 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్ లో ప్రభుత్వ ఆసుపత్రి, వార్డు ఆఫీస్,హుడా కాలనీ విద్యా వాణి హై స్కూల్ లో,అంగన్వాడీ కేంద్రంలో,జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు చిన్నారులకు,స్థానిక అంగన్వాడీ టీచర్, ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్న హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ.... చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది, ఒక చిన్న పోలియో చుక్క జీవితాంతం ఒక చిన్నారిని వికలాంగత్వం నుంచి కాపాడగలదు,మన దేశం ఇప్పటికే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, అప్రమత్తతతో అర్హులైన ప్రతి చిన్నారికి చుక్కలు అందేలా చూడటం మనందరి సామాజిక బాధ్యత, తల్లిదండ్రులందరూ తమ పిల్లలతో పాటు పొరుగువారి,బంధువుల పిల్లలకు కూడా సమీపంలోని కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించడం జరిగింది,అలాగే ఎండనక, వాననక ప్రతి ఇంటికీ ఈ సందేశాన్ని చేరవేస్తూ,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో అంకితభావంతో సేవలు అందిస్తున్న వైద్యశాఖ సిబ్బందికి,ఆశా వర్కర్లకు,అంగన్‌వాడీ కార్యకర్తలకు నా హృదయపూర్వక అభినందనలు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్,మారెళ్ల వెంకటేశ్వర్లు,బీజేపీ యువ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు,బీజేపీ నాయకులు నరసింహ,సురేష్ ఇతరులు పాల్గొన్నారు.

# హైడ్రా బాధితులకు న్యాయం చేయాలి

.అక్రమ స్థలాలు విక్రయించిన బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలి: ముద్దం నరసింహ యాదవ్

.విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ చత్రీగడ్డ సర్వే నంబర్--1లో హైడ్రా చేపట్టిన కూల్చివేతలతో నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఆయన ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.చట్టవిరుద్ధంగా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడాన్ని సమర్థిస్తున్నామని, అయితే అమాయక ప్రజలను మోసగించి అక్రమ స్థలాలను విక్రయించిన బ్రోకర్లు, సంబంధిత వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.చట్టబద్ధమైన స్థలాలనే నమ్మి జీవితకాల పొదుపులతో ప్లాట్లు కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి కుటుంబాలు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. అలాంటి బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచి తగిన న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.గతంలో కొందరు ప్రభావశీలులు ఈ స్థలాలను విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటూ, బాధితుల వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర ఆధారాలను సేకరించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఇళ్లను కోల్పోయిన అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని ముద్దం నరసింహ యాదవ్ హామీ ఇచ్చారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాట

కుంట్లూరు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమగౌని భాస్కర్ గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 28(ప్రజాజ్యోతి)** నాగోల్ సర్కిల్ 11 మున్సిపాలిటీ కుంట్లూరు డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం వార్డు కార్యాలయం ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కుంట్లూరు డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,తాజా మాజీ ఎంపీటీసీ భీమగౌని భాస్కర్ గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వంటి ప్రమాదకరమైన వ్యాధి ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో చుక్కలు చిన్నారులను శాశ్వత వైకల్యం నుండి రక్షించే సమర్థమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, ఏ చిన్నారి ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత దేశంగా మార్చడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

# పోలియోపై విజయం రెండు చుక్కలతోనే సాధ్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 28(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ హెల్త్ కమ్యూనిటీ సెంటర్ లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ సూపరిండెంట్ రవీందర్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో వంటి ప్రమాదకరమైన వ్యాధి ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో చుక్కలు చిన్నారులను శాశ్వత వైకల్యం నుండి రక్షించే సమర్థమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని,ఏ చిన్నారి ఈ అవకాశాన్ని కోల్పోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 700 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం జరిగిందన్నారు, పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో చేపట్టి భారతదేశం నుండి పోలియోను తరిమికొట్టాలన్నారు.

# 2017లోనే గ్రామపంచాయతీ నుండి అన్ని అనుమతులు తీసుకున్నాం

ఇందిరమ్మ ఇండ్ల పథకంలోను ఇల్లు మంజూరు అయింది

తప్పుడు ఆరోపణలు చేసి మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు

ఇంటి యజమాని మేకల లక్ష్మమ్మ



**రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** అన్ని అనుమతులు తీసుకొని ఇల్లు నిర్మాణం చేపడుతుంటే కావాలనే మానసికంగా ఇబ్బంది పెట్టేందుకే కొందరు సత్య ఆరోపణలు చేస్తున్నారని ఇంటి నిర్మాణం చేపడుతున్న మహిళ మేకల లక్ష్మమ్మ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం తొండపల్లి గ్రామం పరిధిలో 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పేదలకు పంపిణీ చేసింది. అప్పుడు ప్రభుత్వం ద్వారా పట్టా పొందిన తహేరా బేగం వద్ద నుండి పది సంవత్సరాల క్రితం కావేలిగూడ గ్రామానికి చెందిన మేకల లక్ష్మమ్మ కొనుగోలు చేసింది, అప్పుడే గ్రామపంచాయతీలో 2017 సంవత్సరంలో ఇంటి నిర్మాణానికి అన్ని అనుమతులు తీసుకొని తధానంతరం ఇంటి టాక్స్ లను కూడా చెల్లించడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కొందరు వచ్చి నేను నిర్మిస్తున్న ఇంటికి పట్టానే లేదని తప్పుడు ప్రచారం చేసి మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని, అలాంటి అసత్య తప్పుడు ఆరోపణలు చేసి ఇబ్బంది పెట్టొద్దు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలోనూ ఇంటి నిర్మాణానికి మంజూరు చేసుకుంటే ఇల్లు కూడా మంజూరు అయిందన్నారు. ఈ పథకంలో తాను నిర్మించిన నిర్మాణానికి లక్ష రూపాయలు కూడా ఇందిరమ్మ ఇంటి పథకంలో తన బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. తనను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

సిడి తండ సర్పంచ్ గబ్రు చౌహాన్

డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ గబ్రు చౌహాన్



**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** పోలియో రహిత సమాజమే లక్ష్యమని సిడి తండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. ఆదివారం కొత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి సిడి తండ సర్పంచ్ గబ్రు చౌహాన్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..0-5 సంవత్సరాల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయిస్తే పోలియోను తరిమేసిన వారవుతారని సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్,నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్,శాంతి శ్రీను నాయక్,నాగేష్ నాయక్, నాయకులు చందర్ నాయక్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# హస్మత్‌పేట్ హైడ్రా బాధితులకు ఎంపీ ఈటల రాజేందర్ భరోసా

. పేదల ఇళ్ల జోలికి వస్తే సహించం

. భూములపై రెవెన్యూ అధికారులు స్పష్టత ఇవ్వాలి





**బోయిన్‌పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ సర్వే నంబర్--1లో ప్రభుత్వ భూమిలో ఇటీవల హైడ్రా చేపట్టిన కూల్చివేతల నేపథ్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు.హస్మత్‌పేట్ వద్ద బాధితులతో మాట్లాడిన ఆయన, పేదల పక్షాన తాము అండగా ఉంటామని, పేదల ఇళ్లను కూల్చివేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమ బాధలను ఎంపీకి వివరించిన బాధితులు కన్నీటి పర్యంతమవగా, ఆయన వారిని ఓదార్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేదల ఇళ్లను యథేచ్ఛగా కూల్చివేస్తున్నారని, పేదల ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని ఈటల రాజేందర్ విమర్శించారు.హస్మత్‌పేట్‌లోని భూమి పురావస్తు శాఖదా, ప్రభుత్వానిదా లేదా ప్రైవేట్ వ్యక్తులదా అనే అంశంపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టులు పలుమార్లు మందలించినప్పటికీ హైడ్రా తీరు మారడం లేదని ఆక్షేపించారు.రాజకీయ నాయకులు, దళారుల చేతుల్లో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవాలని, పేదల ఇండ్ల జోలికి వెళ్లొద్దని సూచించారు. దళారులు పేదలను మోసం చేసి స్థలాలు విక్రయిస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.వివాదాస్పద భూములను కొనుగోలు చేసే ముందు పేద, మధ్యతరగతి ప్రజలు అన్ని కోణాల్లో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ప్రభుత్వం పేదలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేపడతామని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో ముమ్మరంగా "సర్ "సర్వే పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్.!



**ప్పల్,జూన్28,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేష్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉప్పల్ నియోజకవర్గం, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో సర్ ఉప్పల్ కోఆర్డినేటర్ వరలక్ష్మి ప్రత్యేకంగా పర్యటించి, సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొని సర్వే వివరాలను పర్యవేక్షించారు.వరలక్ష్మి ప్రతి బూత్ ప్రతి ఇల్లు తిరుగుతూ, సర్వే ఫారమ్‌ను ఎలా నింపాలి, దానికి ఎలాంటి వివరాలు అవసరమవుతాయి అనే విషయాలపై ప్రజలకు కూలంకషంగా అవగాహన కల్పించారు. సర్వే పరిశీలనతో పాటు, డివిజన్‌లో జరుగుతున్న పిల్లల పోలియో డ్రాప్స్ కార్యక్రమం లో కూడా వరలక్ష్మి పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఆశా వర్కర్లకు అండగా ఈ పోలియో డ్రాప్స్ కార్యక్రమంలో ఉదయం నుండి నిరంతరం శ్రమిస్తున్న 50 మంది ఆశా వర్కర్లకు ఆకారపు అరుణ్ పటేల్ స్వయంగా భోజన వసతి కల్పించి వారి సేవలను అభినందించారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండే నాయకులకు ప్రభుత్వ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజీవ్ రెడ్డి కిషోర్ రఘు, చోటా రాజేష్ నవీన్ బొట్టు యాదగిరి ఉదయ్ లింగం నరేష్ సాయి సుమిత్ ధనలక్ష్మి లక్ష్మి శోభ విజయ ధనశ్రీ కిరణ్ మై ప్రవీణ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్‌కు ప్రజలు సహకరించండి

ఎస్ఐఆర్‌పై ప్రజల్లో అవగాహన కోసం 2కే రన్
ఆర్డీవో పార్థసింహారెడ్డి

**చేవెళ్ల, జూన్ 28(ప్రజా జ్యోతి):** ఓటరు జాబితాను మరింత పకడ్బందీగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి కోరారు. ఓటరు జాబితా సవరణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆదివారం చేవెళ్లలో 2కే రన్ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి శంకర్‌పల్లి చౌరస్తా వరకు సాగిన అవగాహన ర్యాలీలో ఆర్డీవోతో పాటు తహసీల్దార్, కృష్ణయ్య అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్‌లో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి ఇంటింటికీ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి ఓటరు వివరాలు కీలకం ప్రజలు తమ కుటుంబ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తిగా నమోదు చేసి సంబంధిత బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో చేరేలా చూడటంతో పాటు అనర్హుల పేర్లను తొలగించేందుకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని అన్నారు. సమన్వయంతో ముందుకు సాగాలి బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, సరైన ఓటరు జాబితా కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా సహకరించాలని ఆర్డీవో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# పోలియో కేంద్రాలు పరిశీలిస్తూ చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,జూన్28,(ప్రజా జ్యోతి):** ఉప్పల్ డివిజన్ శాంతి నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన పల్స్ పోలియో పలు కాలనీ లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించి మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 5సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పకుండ రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు తద్వారా పోలియోను అంతమొదించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని పేర్కొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి అలుగుల అనిల్ కుమార్,ప్రవీణ్ కుమార్ గణేష్, బాలరాజు మహిళ నాయకులు రూతమ్మ జనగాం సరిత,జంగమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు...5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి

బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్

కూకట్ పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) : శేర్లింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శఅశ్వంత్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ "0–5 ఏళ్ల లోపు పిల్లలందరికీ ఈ రెండు చుక్కలు వేయించాలి. పోలియో రహిత సమాజం మనందరి బాధ్యత. తల్లిదండ్రులు వెంటనే దగ్గరలోని బూత్‌కు వచ్చి చుక్కలు వేయించాలి" అని పిలుపునిచ్చారు. వారు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్ల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, నాయకులు రమేష్, రాజేందర్, భద్రయ్య రామచందర్, సాయి, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉప్పల్‌లో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,జూన్28,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి )తో పాటు ఉప్పల్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనారాయణ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడం లో ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ( డి ఎం హెచ్ ఓ ) డాక్టర్ ఉమా గౌరీ మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించే కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# బీరప్ప గడ్డ డివిజన్ లో బూత్ కమిటీ సమావేశం

" సర్ "పై ప్రత్యేక దృష్టి సారించాలి
ఏ ఒక్క ఓటరు కూడా తన ఓటు కోల్పోవద్దు
రాష్ట్ర బీఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్,జూన్28,(ప్రజాజ్యోతి)** చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బ్యాంక్ కాలనీ లోనీ డివిజన్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బూత్ కమిటీల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీరప్ప గడ్డ డివిజన్ కు సంబంధించిన ప్రతి బూత్ కమిటీ సభ్యులు ( సర్ ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి బూతు కు సంబంధించిన ఏజెంట్లు వారి వారి బూత్ ప్రాంతంలో బిఎల్వో లతో పాటు తప్పనిసరిగా కాలనీలలో బస్తీ లలో తిరిగి ప్రతి ఇంటికి ఓటర్ ఫార్మ్ అందించే విధంగా వారి వెంబడి ఉండాలని అన్నారు. ఏ ఒక్క ఓటర్ కూడా ఓటు హక్కు కోల్పోవద్దని, బిఎల్ఓ ల ద్వారా ఫామ్స్ అందుకున్న ప్రతి ఒక్కరికి ఫామ్స్ నింపడానికి కూడా సహకరించాలని, దొంగ ఓట్లు తొలగించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా త్వరలో జరగబోయే పార్టీ మెంబర్షిప్ కార్యక్రమానికి కూడా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి బూత్ ఏజెంట్లు ప్రత్యేక చొరవతో పెద్ద ఎత్తున మెంబర్షిప్ కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో బీరప్ప గడ్డ డివిజన్ కి సంబంధించిన ఇరవై ఒక్క (21) బూత్ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




# పోలియో రహిత భారత లక్ష్యానికి అందరూ సహకరించాలి: మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్ జూన్ 28 ప్రజా జ్యోతి దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించేందుకు ప్రతి ఐదు సంవత్సరాల లోపు చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో--2026 కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకటాపురం డివిజన్‌లోని సుభాష్‌నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి, కుటుంబ సభ్యుడు, సంరక్షకుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఒక్క చిన్నారిని కూడా వదలకుండా అందరికీ పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో లావణ్య రెడ్డి, వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నౌరిన్, మాజీ కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, శ్రీనివాసులు, సయ్యద్ మోసిన్, పవన్ ముత్యాలు, రామలింగారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల భవిష్యత్తు కోసం..2 పోలియో చుక్కలు

సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ ఎర్రోళ్ల జగన్

**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో రాకుండా తల్లిదండ్రులు రెండు పోలియో చుక్కలు వేయించాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.ఆదివారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలియో రహిత సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత.ఈ మహత్తర లక్ష్యం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఆకలపల్లి మాధవి, అంగన్వాడీ టీచర్స్ కే జ్యోతి,కోళ్ల లక్ష్మి,ఆశా వర్కర్ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, జూన్ 28. (ప్రజా జ్యోతి):** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హస్మత్‌పేట్ మోడల్ మార్కెట్, అంజయ్యనగర్ కమ్యూనిటీ హాల్, హరిజన బస్తీ, ఆర్ఆర్ నగర్ హెచ్ఏఎల్ పార్కులలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదివారం సందర్శించారు.ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పోలియో నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తున్న వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది సేవలను ఆయన అభినందించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజారోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసింగరావు, బాల్‌రాజ్, బుర్రి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మక్కల సత్యనారాయణ, నరసింహ, మల్లేష్ యాదవ్, శేఖర్ యాదవ్, మెడికల్ ఆఫీసర్ డా. ఎలిజా కెన్నెడీ, ఫార్మసీ ఆఫీసర్ కె. ప్రభంద, ల్యాబ్ టెక్నీషియన్ కె. కీర్తి, అకౌంటెంట్ ఎం. సునీల్ రాజ్, ఏఎన్ఎంలు ఎ. సరిథ, ఎ. శ్రావంతి, పి. సంధ్యారాణి, పి. జ్యోతి, వి. మంజుల, ఆశా వర్కర్లు ఉమారాణి, సుమలత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారి ఆరోగ్యమే మన భవిష్యత్తు!

**ఉప్పల్,జూన్28,(ప్రజా జ్యోతి):** రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లితండ్రుల బాధ్యత అని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. "రెండు చుక్కలు... ప్రతి చిన్నారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు!" ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ అబ్దుల్ మతిన్ వజీర్ బాబా ఎన్ ఎస్ యు ఐ సాయి తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదల ఇళ్ల కూల్చివేత బాధాకరం

. బాధితులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తాం: బీజేపీ నేత ఏనుగుల తిరుపతి

**బోయిన్‌పల్లి, జూన్ 28. (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ చత్రీగడ్డ సర్వే నంబర్--1లో హైడ్రా చేపట్టిన కూల్చివేతలతో నిరుపేద కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయని బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, నిరుపేదల ఇళ్లను కూల్చివేయడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు. సర్వే నంబర్--1లో జరిగిన కూల్చివేతల ఘటన తీవ్ర సంచలనం సృష్టించినప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధులు బాధితులను పరామర్శించేందుకు ముందుకు రాకపోవడం బాధాకరమని అన్నారు. ఈ పరిస్థితుల్లో బాధిత కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయని పేర్కొన్నారు.ఆదివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బాధితులను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన ప్రకటించార. అక్రమ స్థలాల నమోదు ఎలా జరిగిందనే అంశంపై సంబంధిత రెవెన్యూ అధికారులు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పాత్రపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పలువురు బాధితులు కూడా తమ ఆవేదన వ్యక్తం చేస్తూ, తమ సమస్యలు పరిష్కారం కాకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.



# పోలియో రహిత భారతదేశమే మన లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, జూన్ 28.(ప్రజా జ్యోతి):** పికెట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వైద్య సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలియో రహిత భారతదేశమే మన అందరి లక్ష్యమని, దీనిని సాధించాలంటే ప్రతి బిడ్డకూ క్రమం తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని టీకాలను తప్పనిసరిగా వేయించాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, మీ పిల్లల ఆరోగ్యం కోసం దగ్గరలోని పోలియో కేంద్రానికి వెళ్లి చుక్కల మందు వేయించాలని,ఇది పూర్తిగా ఉచితం, సురక్షితమని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశాల్ రాజ్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ



అల్వాల్ జూన్ 28 ప్రజా జ్యోతి వెంకటాపురం డివిజన్‌లోని టెలికాం కాలనీలో బీఆర్ఎస్ నాయకులు సురేష్, శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డును పొందాలని సూచించారు. లేబర్ కార్డు ద్వారా కార్మికులు, వారి కుటుంబ సభ్యులు విద్య, వైద్యం, బీమా, ఆర్థిక సహాయం, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడైన కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టెలికాం కాలనీకి చెందిన రమణారెడ్డి, బ్రహ్మాచారి, ప్రమోద్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, సురేష్, సంపత్, ముత్యాలు, సురేష్ రెడ్డి, కన్నా, వీరేశ్,

# మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

## సమాజ రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

## జనసేన నాయకులు ప్రేమ కుమార్

**కూకట్‌పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి) :** యువతను మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఆదివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఛత్రపతి ధర్మ రక్షణ సేవ అధ్యక్షుడు కర్రా వేణుగోపాల్ ఆధ్వర్యంలో “మత్తుపదార్థాలకు నో చెప్పండి” అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్--1లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ రోడ్డు నంబర్--5 వరకు సాగింది. యువత, సామాజిక కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తుపదార్థాల వ్యతిరేక నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్ట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ “దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. నేటి యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని అన్నారు. యువత స్వయంగా మత్తుపదార్థాలకు దూరంగా ఉండడమే కాకుండా, వాటి నిర్మూలనలో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు. మత్తు పదార్థాలు విక్రయించే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుని, చట్టపరంగా కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతను రక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావించాలని సూచించారు. తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకం

యువతను సరైన మార్గంలో నడిపించడంలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని ప్రేమ కుమార్ పేర్కొన్నారు. పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి ఉంచుతూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు. ఇంటి నుంచే మంచి విలువలు పెంపొందితేనే సమాజంలో మత్తుపదార్థాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. వైద్యులు, సామాజిక ప్రముఖుల అవగాహన సందేశాలు ఈ కార్యక్రమంలో యోగేష్ ప్రభు, డాక్టర్ రామ్ సింగ్, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ రమేష్, నాగేశ్వర్ గుప్తా, జి. ప్రసాద్, అనిత గాలి తదితరులు పాల్గొని మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక



దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, యువత ర్యాలీలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, మండలి అనిల్, రణదీప్, ప్రసాద్ నాయుడు, ప్రవీణ్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు దీపక్ చౌదరి, హరిబాబు, శ్రావణ్ బత్తుల, కాలనీ వాసులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజానికి బలమైన సందేశం ఈ అవగాహన ర్యాలీ ద్వారా యువతకు మత్తుపదార్థాల దుష్పరిణామాలపై చైతన్యం కల్పించడంతో పాటు, మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. యువత, తల్లిదండ్రులు, ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక సంస్థలు సమిష్టిగా కృషి చేసినప్పుడే మత్తుపదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని కార్యక్రమంలో పలువురు అభిప్రాయపడ్డారు.

# వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో పోలియో చుక్కల కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,జూన్28,(ప్రజాజ్యోతి):** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక ఏరియా హాస్పిటల్‌లో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, యువ నాయకులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్‌ను సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం డాక్టర్లతో స్థానిక ప్రజలతో మాట్లాడారు. అరుణ్ పటేల్ మాట్లాడుతూ: “హాస్పిటల్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వైద్య సిబ్బందిని కోరడం జరిగింది. అలాగే, స్థానిక ప్రజలకు హాస్పిటల్ లో ఎలాంటి సమస్యలు ఎదురైనా, వైద్య సేవల్లో ఏవైనా లోపాలు ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకురావాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి మేము ఎల్లప్పుడూ ముందుంటాం.”

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జలీల్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేవెళ్లి కిషోర్, రఘు, మహిళా నాయకురాలు లక్ష్మి, ధనలక్ష్మి, పావని మరియు కార్యకర్తలు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్ తొలగింపునకు ఎమ్మెల్యే హామీ

**అల్వాల్ జూన్ 28 ప్రజా జ్యోతి** అల్వాల్ మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని కోరుతూ హిందూ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ సభ్యులు, వివిధ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, హిందూ స్మశానవాటికలో కొనసాగుతున్న డంపింగ్ యార్డ్ కారణంగా తీవ్ర వాయు, నీటి కాలుష్యం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఆస్తమా సహా పలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సమస్యను పరిష్కరించే సామర్థ్యం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికే ఉందనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ పలువురు భావోద్వేగానికి లోనయ్యారు. వారి సమస్యలను ఓర్పుగా విన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందిస్తూ, మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలోని డంపింగ్ యార్డ్ తొలగింపునకు తాను గతంలో చెత్త మధ్యలో కూర్చొని ధర్నా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమస్యను తెలంగాణ శాసనసభతో పాటు జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో ప్రస్తావించానని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకతాటిపైకి వస్తే ప్రజల తరఫున మరింత బలంగా పోరాడి డంపింగ్ యార్డ్ తొలగింపుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అధికారులు ఆధునిక సాంకేతికతతో ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా అన్ని విధాలా ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ స్మశానవాటిక పరిరక్షణ కమిటీ సభ్యులు, వివిధ రెసిడెంట్స్



వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కవిత, పుష్ప, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పవన్, సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ప్రశాంత్ రెడ్డి, ఆనంద్, జ్యోతి గౌడ్, నరసమ్మ, సులోచన, భాస్కర్ రెడ్డి, మహేష్‌తో పాటు వివిధ కాలనీలకు చెందిన అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నిండైన జీవితానికి రెండు చుక్కలే బలం

అలియాబాద్ కౌన్సిలర్ గాదె వెంకటేష్



**శామీర్ పేట్, జూన్ 28,(ప్రజాజ్యోతి)** నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమని అలియాబాద్ 7వ వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్ అన్నారు. ఆదివారం అలియాబాద్ 7వ వార్డులో పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని శాశ్వతంగా నివారించొచ్చని తెలిపారు. అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించి,చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుదామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, మల్లు రాజు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా యాపచెట్టు యాదగిరి నియామకం

నియామక పత్రం అందజేసిన డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ 118వ డివిజన్ అధ్యక్షులు కోలన్ ప్రదీప్ రెడ్డి శంషాబాద్ 118వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా యాపచెట్టు యాదగిరిని నియమిస్తూ ఆదివారం నియామక పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా యాపచెట్టు యాదగిరి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన బీఆర్ఎస్ పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, పార్టీ ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా 118 ఒ 119 డివిజన్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ, 118వ డివిజన్ జనరల్ సెక్రటరీలు గాజుల రాహుల్, జనార్దన్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు గడ్డమీది యాదగిరి, బాత్కు మహేష్ యాదవ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలాప్రసాద్,విజేందర్ ,.పవన్.రుక్మేందర్,ఆనంద్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# 159వ జ్ఞానమాలలో అంబేద్కర్, పూలే, గద్దర్ ఆశయాలపై అవగాహన

అల్వాల్ జూన్ 28 ప్రజా జ్యోతి గద్దర్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 159వ జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు అడ్వకేట్, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ అధికారి వై. బాల్‌రాజ్ గారు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకులు శ్రీ స్వామి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, ప్రజా గాయకుడు గద్దర్ చిత్రాలకు జ్ఞానమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం వారి జీవిత విశేషాలు, సమాజానికి చేసిన సేవలు, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాలపై స్ఫూర్తిదాయక సందేశాలు అందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం తరఫున ట్రెజరర్ డప్పు ఆనంద్ గారు, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ తరఫున టి.ఎం. కృష్ణ గారు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ తహసీల్దార్ బాలరాజ్ గారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆంగ్లంలో రచించిన “కుల నిర్మూలన” గ్రంథాన్ని, బోయి భీమన్న తెలుగు అనువాద ప్రతులను 20



మందికి పంపిణీ చేశారు. ఈ గ్రంథాన్ని చదివి అర్థంకాని అంశాలపై తమను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సి.ఎల్. యాదగిరి, జి. రాజయ్య, సి.ఎల్. కృష్ణ, రైల్వే బాల్‌రాజ్, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్, మూర్తి, టి. గణేష్, కె. శ్రీనివాస్, కె. చందర్, ఎల్లమయ్య, రవి, రమేష్ ముదిరాజ్, సాయి, చిత్తయ్య, నర్సింహ, జంగం పార్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే చొరవతో గ్రామీణ రహదారులకు మహార్దశ

రూ.120 కోట్లతో గ్రామీణ రహదారుల అభివృద్ధికి శ్రీకారం

కల్వకుర్తి ఎమ్మెల్యే కృషితో హెచ్ఏఎం కింద 160.కి.మీ బీటీ రోడ్లు మంజూరు

గ్రామీణ ప్రజలకు మెరుగైన రహదారులు నిర్మించడమే తమ ప్రథమ కర్తవ్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**తలకొండపల్లి జూన్28 (ప్రజాజ్యోతి)** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ కర్తవ్యమని,కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.నియోజకవర్గంలో గ్రామీణ ప్రజల రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (హెచ్ఏఎం) కింద కల్వకుర్తి నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం పట్ల ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గంలోని గ్రామీణ స్థాయి రహదారులకు రూ.120 కోట్ల రూపాయలతో దాదాపు 160.కిలోమీటర్లతో కూడిన గ్రామీణ స్థాయిలో 28 బి.టి రోడ్ల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వలన కల్వకుర్తి అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కల్వకుర్తికి వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి పథకంలో ముందుకు నడిపిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.హైబ్రిడ్ యాన్యుటి మోడల్(హెచ్ఏఎం) పంచాయతీరాజ్ (పిఆర్) రోడ్లు భవనాల శాఖ పరిధిలో 28 బి.టీ రోడ్ల నిర్మాణం,మరియు పునః నిర్మాణానికి అనుమతులు లభించాయని తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోని రహదారులను ఆధునిక ప్రమాణాలతో నిర్మించేందుకు గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కల్వకుర్తి నియోజకవర్గం ప్రత్యేకంగా హైబ్రిడ్ యాన్యుటి మోడల్(హెచ్ఏఎం) ప్రథమ దశలో ఎంపిక చేయడం పట్ల శుభప్రదంగా చెప్పుకొచ్చారు.ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల అనుసంధానంతో రహదారులు మరింత మెరుగుపడి ప్రజలకు సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం వెంకట్రావుపేట గ్రామంలో కమటం సురేందర్ తల్లి జంగమ్మ దశదినకర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అదే గ్రామానికి చెందిన గౌస్ తల్లి బువ్వమ్మ అనారోగ్యంతో



మృతిచెందిన విషయం తెలుసుకుని ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్,ఏఎంసి చైర్మన్ యాట గీత నరసింహ,తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహా,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరెడ్డి,కసిరెడ్డి రాజు రెడ్డి,ఎఎంసి డైరెక్టర్లు ఎండి.అజీమ్,శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచులు పయ్యావుల రమేష్ యాదవ్,కాడమోని శ్రీశైలం,నాయకులు ఆవంచ నరసింహారెడ్డి,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,రఘుపతి రెడ్డి,రామ్ రెడ్డి,జగ్గారెడ్డి,రాజేందర్ తదితరులున్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు: ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్



**కూకట్ పల్లి, జూన్ 28 (ప్రజా జ్యోతి)** : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సందర్శించారు .ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారుల భవిష్యత్తును సురక్షితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ వారి ఇంట్లోని చిన్నారులకు బాధ్యతగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, మన పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం, వైకల్య రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, శ్రీనివాస్,బాబు రావు, వేణు,తుకారాం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో బీఆర్ఎస్ కార్యకర్త కరంచంద్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

ముగ్గురు పిల్లల భవిష్యత్తుకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ
శైలజకు ఉద్యోగం కల్పించేందుకు పూర్తి సహకారం: కేటీఆర్
కరంచంద్ సేవలను పార్టీ ఎప్పటికీ మరువదు: కేటీఆర్
కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడం పార్టీ బాధ్యత
సబితా ఇంద్రారెడ్డి, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో కలిసి నివాళి
యెన్కెపల్లిలో విషాద కుటుంబానికి ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ నాయకత్వం
కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన పార్టీ నేతలు
కరంచంద్ కుటుంబానికి అన్ని విధాలా తోడుగా ఉంటామని భరోసా
మొయినాబాద్‌లో బీఆర్ఎస్ నేతల పరామర్శ





**మొయినాబాద్, జూన్ 28 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు డప్పు కరంచంద్ ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం సాయంత్రం యెన్కెపల్లిలోని కరంచంద్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కరంచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కరంచంద్ సతీమణి శైలజతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడిన కేటీఆర్, పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కరంచంద్ ముగ్గురు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి పేర్లపై ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అలాగే శైలజకు తగిన ఉద్యోగం కల్పించేలా పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

కరంచంద్ పార్టీ కోసం ఎంతో నిబద్ధతతో పనిచేసిన నాయకుడని కొనియాడిన కేటీఆర్, ఆయన సేవలను బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం పార్టీ బాధ్యత అని, వారి కుటుంబాలకు అండగా నిలవడం తమ కర్తవ్యమని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అవసరం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, కరంచంద్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, నరోత్తం రెడ్డి, సర్దార్ నగర్ మాజీ డైరెక్టర్ కుమ్మరి రాము,యెన్కెపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, కుమ్మరి సాయికిరణ్ ,ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కరంచంద్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాయకుల రాకతో యెన్కెపల్లి గ్రామంలో విషాద వాతావరణం నెలకొనగా, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కరంచంద్‌కు నివాళులర్పించారు. కరంచంద్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన కుటుంబానికి అండగా నిలవాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు

పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలి
రాంపూర్ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి జూన్28 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆదివారం ఫల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం డాక్టర్లు,ఆశాలు,నాయకులతో కలిసి గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ చిన్నారులకు ఫల్స్ పోలియో చుక్కలు వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు ఉన్న బాల,బాలికలందరూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన సూచించారు.పోలియో లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఈ కార్యక్రమం ఎంతో కీలకమన్నారు.ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, ఏఎన్ఎమ్ రేవతి,అంగన్‌వాడీ టీచర్లు మాదు పద్మ,పోగుల లక్ష్మీదేవి,అశా వర్కర్ కాకి జంగమ్మ,అంగన్‌వాడీ ఆయా కాకి నాగమని,గ్రామ నాయకులు,మహిళలు,యువకులు తదితరులు ఉన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు దీక్ష విరమించేది లేదు: హిమాయత్‌నగర్ గ్రామస్థులు

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన బడాబాబులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
3 వ రోజుకు చేరిన 290 మంది పట్టాదారుల రిలే నిరాహార దీక్షలు
19 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలు
సర్వే నెం.151లో ఇచ్చిన పట్టాలకు అనుగుణంగా స్థలాలు చూపించాలని విజ్ఞప్తి
న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని గ్రామస్థుల హెచ్చరిక



**మొయినాబాద్:జూన్ 28 ( ప్రజా జ్యోతి)** హిమాయత్‌నగర్ గ్రామంలోని సర్వే నంబర్ 151లో 19 సంవత్సరాల క్రితం 290 మంది పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేసి, ప్రస్తుతం అదే భూమిని మార్కెట్ నిర్మాణానికి కేటాయించడం అన్యాయమని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన పట్టాలకు అనుగుణంగా ఇంటి స్థలాలు చూపించేంత వరకు దీక్షా శిబిరం నుంచి కదిలేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, తమకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ఆధారంగా ఇళ్లు నిర్మించుకోవడానికి వెళ్లగా అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ముందుగా మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జా చేసిన బడాబాబుల నుంచి ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చిన హక్కులను కాలరాయడం తగదని, ఇకపై ఎలాంటి హామీలను నమ్మబోమని స్పష్టం చేశారు.

హిమాయత్‌నగర్ గ్రామంలోని నాలుగు యువజన సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ దీక్షలో సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ, 19 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న తమకు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఒక్కో కుటుంబంలో పలువురు సభ్యులు ఉన్నప్పటికీ సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పట్టాలకు అనుగుణంగా ఇంటి స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

తమ డిమాండ్లు నెరవేరే వరకు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని, ప్రభుత్వ పెద్దలు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు వెనక్కి తగ్గబోమని గ్రామస్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు కుమ్మరి విఠల్, కట్టమీది శ్రీను, కరీం, గోపాల్ నాయక్‌తో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు, మహిళలు, బాధిత కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేత

**తలకొండపల్లి జూన్28 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో వెలసిన పోచమ్మ దేవాలయ పునఃనిర్మాణంకై దాతలు ముందుకు రావాలని దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ అన్నారు.సర్పంచ్ అధ్వర్యంలో నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ పునఃనిర్మాణంలో భాగంగా ఆదివారం పోచమ్మ తల్లి విగ్రహాలకు గ్రామానికి చెందిన వాస రంగయ్య కుటుంబ సభ్యులైన శివకుమార్,శ్రవణ్ కుమార్,రాజు,కిషోర్ కుమార్,సాయిరాంలు కలిసి రూ. 1లక్ష రూపాయలు విరాళం సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్‌కు అందజేయడం జరిగింది.విరాళం అందజేసిన కుటుంబ సభ్యులు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.పోచమ్మ దేవాలయ పునఃనిర్మాణానికి దాతలందరూ ముందుకు రావాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి



# సర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

ఎంసీ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, జూన్ 28,(ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పారదర్శకంగా చేపట్టాలని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని జగన్ గూడ బూత్ నంబర్ 115,116లో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌వోలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి వివ రాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వీరారెడ్డి బీఎల్వో లు, బీఎల్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండలం సంకేపల్లి అంగన్వాడి కేంద్రంలో పోలియో చుక్కలు వేసుకున్న చిన్నారులు..



**శంకర్ పల్లి; జూన్ 28. (ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండలం సంకేపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేశారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించి పోలియో చుక్కలను వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శంకర్ పల్లి మున్సిపల్ లో పాల్స్ పోలియో కేంద్రంలో పోలియో చుక్కలు వేసిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్



**శంకర్ పల్లి; జూన్ 28. (ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని పోలియోకేంద్రంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వైద్య సిబ్బంది తో కలసి మున్సిపల్ చైర్మన్ సాతా ప్రవీణ్ కుమార్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి పంపించి పోలియో చుక్కలను వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి, కౌన్సిలర్ అశోక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్ డైరెక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ హయత్ నగర్ డిఎం కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 28(ప్రజాజ్యోతి)** ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు సేవల మెరుగుదలపై సూచనలు ఫిర్యాదులను స్వీకరించేందుకు నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని హయత్ నగర్ 1 డిపో మేనేజర్ టి. లావణ్య తెలిపారు. హయత్ నగర్1డిపో నుండి జంట నగరాలలోని పలు రూట్లలో నడిచే ఆర్టీసీ బస్సులతో పాటు, హయత్ నగర్ అబ్దుల్లాపూర్ మెట్టు మండలాలకు చెందిన ప్రయాణికులు నేరుగా డిపో మేనేజర్ కు ఫోన్ చేసి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల మెరుగుదలపై సూచనలు, బస్సుల సమయపాలన, కొత్త సర్వీసుల అవసరం, పాసులు టికెట్లకు సంబంధించిన అంశాలు, సిబ్బంది సేవలు తదితర విషయాలపై ప్రయాణికులు తమ అభిప్రాయాలను వెల్లడించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదు సూచనను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమం నేడు మధ్యాహ్నం 12:00 గంటల నుండి1:00 వరకు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 9959226138 ఫోన్ నెంబర్ కు కాల్ చేసి సమస్యలు సలహాలు సూచనలు అందించాలని కోరారు.ఆర్టీసీ ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ఈ డయల్ యువర్ డిఎం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం..!

- ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ సమత దేవర వెంకట్ రెడ్డి



**చేవెళ్ల, జూన్ 28(ప్రజా జ్యోతి):** పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమత దేవర వెంకట్ రెడ్డి అన్నారు. పల్స్ పోలియో టీకా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఆమె పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారుల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పోలియో వ్యాధి నిర్మూలనకు ప్రజల్లో అవగాహన మరింత పెరగాలని, అర్హత కలిగిన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పార్థసింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో బన్సీలాల్, కౌన్సిలర్లు శ్రీమతి కళ్యాణి, మద్దెల శ్రీనివాస్, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి పీహెచ్‌సీ ఆలూరు వైద్యాధికారి డా. స్వాతి, చేవెళ్ల వైద్యాధికారి డా. వేద, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి
ఖానాపూర్ సర్పంచ్ దుగ్గపురం అనిత శ్రీనివాస్



**తలకొండపల్లి జూన్28 (ప్రజాజ్యోతి)** పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఖానాపూర్ సర్పంచ్ దుగ్గపురం అనిత శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దుగ్గపురం అనిత శ్రీనివాస్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోలియో వ్యాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని,దేశాన్ని పూర్తిస్థాయి పోలియో రహిత దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు.ఐదేళ్లలోపు పిల్లలను తప్పకుండా సమీప పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ప్రమోద,ప్రియదర్శిని,ఎమ్ఎల్హెచ్పి సావిత్రి,అంగన్వాడీ టీచర్ నిర్మళ,ఆశాలు కవితా,రాణి,అంగన్వాడీ ఆయా భారతమ్మ తదితరులు ఉన్నారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు



**తలకొండపల్లి జూన్28 (ప్రజాజ్యోతి)** పోలియో రహిత సమాజంకై ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతూ తమ చిన్నారులకు ఫల్స్ పోలియో చుక్కలు చేయించాలని లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు....అపుడే పుట్టిన చిన్నారుల నుండి 5 సంవత్సరాల చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయిస్తే పోలియో మహమ్మారిని తరిమి కొట్టవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బాల్ రెడ్డి,గ్రామ ఆశ వర్కర్స్ మల్లమ్మ,పద్మమ్మ,యువకులు రబ్బానీ,జంగయ్య,సుక్కమ్మ,క్రిష్ణ,చైతన్య తదితరులు ఉన్నారు.

# రెండు చుక్కలతో పోలియోకు చెక్

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన భానూరి శివశంకర్ గౌడ్



**చేవెళ్ల జూన్ 28(ప్రజా జ్యోతి)**: పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జనరల్ సెక్రటరీ భానూరి శివశంకర్ గౌడ్ అన్నారు. తోల్కట్ట గ్రామపంచాయతీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా భానూరి శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ.. పోలియోను అరికట్టేందుకు రెండు చుక్కల పోలియో మందు ఎంతో కీలకమన్నారు. గతంలో ఎంతో మంది చిన్నారులు పోలియో బారిన పడి జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పల్స్ పోలియో కార్యక్రమంతో దేశం పోలియో రహితంగా మారిందని తెలిపారు. 2014లో ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించడం గర్వకారణమన్నారు. అయితే ప్రపంచంలో ఎక్కడైనా పోలియో కేసు ఉన్నా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని తల్లిదండ్రులకు సూచించారు. "రెండు చుక్కల జీవన బిందువులు.. పిల్లల భవిష్యత్తుకు రక్షణ" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, పోలియో సిబ్బంది, తోల్కట్ట ఉపసర్పంచ్ మహ్మద్ హినాయత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పోలియోను పూర్తిగా నిర్మూలిద్దాం డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లాలో 4.21 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు
చేవెళ్ల నియోజకవర్గంలో 32 వేల మంది చిన్నారులకు పల్స్ పోలియో
ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు



**మొయినాబాద్, జూన్ 28 ( ప్రజా జ్యోతి)** పోలియో మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఆదివారం మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలో 8,210 మంది సిబ్బంది ద్వారా 4 లక్షల 21 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1,850 పోలియో కేంద్రాల ద్వారా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో 32 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందిస్తున్నట్లు వెల్లడించారు. పోలియో నిర్మూలన కోసం ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని పేర్కొన్న ఆయన, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీం భరత్, మున్సిపల్ చైర్పర్సన్ షాబాద్ సోనియా దర్శన్, మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, కంజర్ల భాస్కర్, స్వామి, జిల్లా వైద్యాధికారి స్వర్ణకుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మండల శాఖ అధ్యక్షుడు మాణయ్య, సీనియర్ నాయకులు దేవరంపల్లి మహేందర్ రెడ్డి, హన్మంత్ యాదవ్, గడ్డం వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పోజిగూడ ప్రభుత్వ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం

5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు
నిండు జీవితానికి రెండు చుక్కలు తల్లిదండ్రులకు కౌన్సిలర్ జగపతి పిలుపు



**మొయినాబాద్: జూన్ 28 (ప్రజా జ్యోతి):** అప్పోజిగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ కల్లెంల జగపతి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'సర్' ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి



**తలకొండపల్లి జూన్28 (ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పారదర్శకంగా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొండపల్లి కాంటెస్టడ్ సర్పంచ్ అవంచ నరసింహా రెడ్డి అన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో 21వ బూత్ ఇంఛార్జ్ మీసేవ మల్లేష్ అధ్వర్యంలో ఓటర్లకు బిఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న సందర్భాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవంచ నరసింహా రెడ్డి పరిశీలించి బిఎల్ఓలతో కలిసి ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఎల్వోలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్ల పరిధిలో ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి సక్రమంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా,నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు.జూలై 24 వరకు కొనసాగనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బూత్ను క్షుణ్ణంగా పరిశీలించి, జూలై 30న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నందున ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ పద్మ శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మీ సేవ మల్లేష్,పెరుమాళ్ల నారాయణ,రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

# రెండు పోలియో చుక్కలతో అంగవైకల్యాన్ని రూపుమాపుదాం

అలియాబాద్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, జూన్ 28,(ప్రజాజ్యోతి)** రెండు పోలియో చుక్కలతో చిన్నారుల్లో అంగ వైకల్యాన్ని రూపుమాపుదామని అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం అలియాబాద్ మున్సిపాలిటీ వార్డు కార్యాలయంతో పాటు లాల్ గడి మలక్ పేట్ లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంటిలోని పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించడం ప్రతీ పౌరుడి బాధ్యతగా తీసుకోవాలని, భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు రాకుండా పాటించాలన్నారు.తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపకపోతే, పోలియో వ్యాధి జీవితాంతం సమస్యగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 14 వార్డు కౌన్సిలర్ మౌనిక బాబు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించండి
గ్రామ సర్పంచ్ పాలమాకుల మల్లయ్య
చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్



**షాబాద్ 28 (ప్రజా జ్యోతి)** చిన్నపిల్లల బంగారు భవిష్యత్తుకు రక్షణ కవచంలాంటివి పల్స్ పోలియో చుక్కలు అని నాగర్ కుంట సర్పంచ్ పాలమాకుల మల్లయ్య అన్నారు. ఆదివారం షాబాద్ మండలంలోని నాగర్ కుంట గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాలమాకుల మల్లయ్య హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ పాలమాకుల మల్లయ్య సూచించారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని తెలిపారు. ,అంగన్వాడీ టీచర్స్,ఏఎన్ఎం,ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తీగాపూర్లో పల్స్ పోలియో చుక్కలను వేసిన గ్రామ సర్పంచ్ జయప్రధ జగన్మోహన్ రెడ్డి



**కొత్తూర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బీరంగూడ జయప్రధ జగన్మోహన్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు రావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనెల అండాలు రాజు, వార్డు సభ్యులు పబ్బే స్వర్ణలత జనార్దన్, మారావోణి శ్రీను, మామిడిపల్లి రాధికా మహేందర్తో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మన్ కి బాత్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

– అదివారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన్ కి బాత్" 135 ఎపిసోడ్ కార్యక్రమ ప్రసారం



**శేరిలింగంపల్లి,జూన్ 28 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నాంపల్లిలోని అవును బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్,రాష్ట్ర పార్టీ ఇంచార్జ్ అభయ్ పాటిల్ జీ, రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, రాష్ట్ర సంఘటన మహా మంత్రి చంద్రశేఖర్ జీ తో కలిసి పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. లోకల్ శీ గ్లోబల్ అభివృద్ధిలో దేశ ప్రజలందరు భాగస్వామ్యం కావాలని కోరుతూనే... మానవ శారీరక, మానసిక ప్రశాంతత కోసం యోగా ప్రాముఖ్యత, క్షేత్ర స్థాయిలో క్రీలకు ప్రోత్సాహం,ప్రభుత్వ తోడ్పాటు వంటి కలిసి కిలక అంశాలతో పాటు మానవ జీవ వైవిద్యం వంటి అంశాలపై ప్రధాని మోదీ తన మన్ కి బాత్ ఎపిసోడ్ లో ప్రస్తావించి ప్రజలకు వివరించారు.